# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :80 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: శనివారం 18-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## రక్తనిధి నిల్వలో నిర్లక్ష్యం తగదు

విజయవాడ, సురక్షితమైన రక్తం అందుబాటులో ఉండేలా చూడడానికి, జిల్లాకొక ప్రభుత్వ రక్త నిధి కేంద్రం స్థాయి పెంచడం ద్వారా నాణ్యమైన సేవలందించాలని సిఫార్సు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటి వరకు జిల్లాలో అలాంటి రక్త నిధుల ఏర్పాటు అంతంతమాత్రంగానే ఉన్నాయి. రక్తం సేకరించిన తేదీ, దాతపేరు, చిరునామా, వయస్సు, బరువు, హిమోగ్లోబిన్ శాతం, రక్తం గ్రూపు మొదలైన అంశాలను సూచిస్తూ రక్తదాతల రిజిస్టర్‌ను రక్త నిధి కేంద్రాలు నిర్వహించాలి. ఆరోగ్యంగా ఉండి రక్తదానానికి ఒప్పుకున్న దాత నుంచి మాత్రమే రక్తం సేకరించినట్టు సంచులపై సూచికలు అతికించాలి. అంతేకాక నిర్ణీత ప్రమాణాలు లేని రక్త నిల్వలను నాశనం చేసేందుకు, రక్తమార్పిడి ద్వారా అంటురోగాలు ప్రబలకుండా చూసేందుకు ఇది దోహద పడుతుంది. దీనివల్ల రోగులకు అనుకూలంకాని రక్తం ఇచ్చే ప్రమాదం ఉండదు. జిల్లాలోని రక్త నిధి కేంద్రాలను కలుపుకుని రక్త నిధులన్నింటిలోనూ సేకరించిన రక్తపు యూనిట్లు–, నిర్ణీత గడువులోగా ఉపయోగించకపోవడం వల్ల పడేయాల్సి వస్తోందని ఆడిట్ అధ్యయనంలో తేలింది.

## రైతులకు శుభవార్త..ఖరీఫ్ పంటలకు భీమా



హైదరాబాద్,తెలంగాణలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతోంది. అప్పటి నుంచే పంట బీమా పథకాన్ని అమలు చెయ్యాలి అనుకుంటున్న ప్రభుత్వం.. అందుకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. బీమాను అమలుచేసే కంపెనీలను ఎంపిక చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు పరిశీలించి.. రైతులను పూర్తిగా ఆదుకునేలా బీమా కవరేజ్ ఉండేలా చెయ్యాలని మంత్రి సూచించారు. అలాగే.. ఖరీఫ్ సాగులో భూసార పెంపుకోసం పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై రైతులకు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. ఈ పనిని టీఎస్ సీడ్స్ అధికారులకు అప్పగించారు. ఈమధ్య కురిసిన అకాల వర్షాల్లో పంట నష్టపోయిన రైతులకు మొదటి విడత పరిహారం 15 కోట్లు పంపిణీ పూర్తవ్వడంతో ఏప్రిల్ (రెండోవిడత), మే (మూడోవిడత)లో జరిగిన పంట నష్ట వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు ఇచ్చే రైతులకు, వచ్చే నెలాఖరులోగా ఫలితాలు ఇచ్చేలా చెయ్యాలని కోరారు.

వరి కొయ్యలు తగలబెడితే జరిమానా

ఢిల్లీ చుట్టుపక్కల రైతులు పంటలను తగలబెట్టడం వల్ల అక్కడ వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. అలా తెలంగాణలో జరగకుండా రైతులు పంటలను తగలబెట్టకుండా.. వారికి తగిన అవగాహన కలిగించాలని, వినకపోతే, జరిమానాలు కూడా విధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడును నెలాఖరులోగా కొనాలని అధికారులకు తెలిపారు. ఉద్యానశాఖ అధ్వర్యంలో ప్రభుత్వం కేటాయించిన భూముల్లో మోడ్రన్ టెక్నాలజీతో పండ్లతోటల పెంపును ప్రోత్సహించాలని మంత్రి కోరారు. ఆయిల్ ఫాం కంపెనీల పనితీరు ఆధారంగా చర్యలు తీసుకోవాలనీ, మల్బరిసాగుకు అనుకూల ప్రాంతాల్ని ఎంపిక చేసి, పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

## బీజేపీ ప్లాన్ ఏంటి..?.. అమిత్ షా సమాధానమిదే



న్యూఢిల్లీ, మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ గట్టి ప్రయత్నం చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు వస్తాయంటూ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా (అమిత్ షా) తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు (లోక్‌సభ ఎన్నికలు) ఉన్న విషయం తెలిసిందే. అధికారం చేపట్టాలంటే మ్యాజిక్ ఫిగర్ 272 సీట్లకు పైనే గెలుచుకోవాల్సి ఉంటుంది. అయితే బీజేపీ మాత్రం ఏకంగా 400 సీట్లు గెలుస్తామంటూ గత కొంతకాలంగా ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే జూన్ 4న వెలువడ్డ ఫలితాల్లో 272 సీట్లు రాకపోతే ఎలా..? ప్లాన్ బి ఏంటి..? అని షాను మీడియా ప్రశ్నించింది. దీనికి ఆయన ఆసక్తిగా స్పందించారు. అలా జరిగే అవకాశం తనకు కనిపించడం లేదని, ప్లాన్ బిల్ అవసరం లేదని స్పష్టం చేశారు. 'అలాంటి అవకాశాలు నాకు కనిపించడం లేదు. 60 కోట్ల మంది లబ్ధిదారుల సైన్యం ప్రధాని మోదీకి అండగా ఉంది. వారికి కులం, వయసుతో సంబంధం లేదు. మోదీ అంటే ఏంటి.? ఆయనకు 400 సీట్లు ఎందుకు ఇవ్వాలి..? అనేది వారికి తెలుసు. 'ప్లాన్ ఎ' విజయవంతమవుతుంది. 'ప్లాన్ ఎ' సక్సెస్ కావడానికి 60 శాతం కంటే తక్కువ అవకాశం ఉన్నప్పుడే 'ప్లాన్ బి'ని రూపొందించాలి. మాకు ఇప్పుడు ఆ అవసరం లేదు. ప్రధాని మోదీ అఖండ మెజారిటీతో అధికారంలోకి వస్తారని నేను ఖచ్చితంగా నమ్ముతున్నాను' అని అమిత్ షా చెప్పారు. ఇదే ఇంటర్వ్యూలో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలపై కూడా అమిత్ షా స్పందించారు. గత 10 ఏళ్లుగా రాజ్యాంగాన్ని మార్చేందుకు అవసరమైన మెజారిటీ ఉందని తెలిపారు. కానీ తాము ఎన్నడూ అలా చేయవలసిన అవసరం లేదు. చరిత్రను మార్చే కాంగ్రెస్ పార్టీకి ఉందని అమిత్ షా ఉండాలా? లోక్‌సభలో 400 సీట్లతో సరిహద్దులను పరిరక్షించాలని, భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, పేదల సంక్షేమానికి భరోసా కల్పించాలని బీజేపీ కోరుకుంటోందని ఈ సందర్భంగా అమిత్ షా వివరించారు.

## పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు..



హైదరాబాద్,ఇవాళ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశువులు, గొర్రెల కాపరులు జాగ్రత్తగా ఉండాలని, చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. నేడు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో గంటకు 40 %–% 50 కి.మీ. వేగంతో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలతో పాటు భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఇక రేపు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు గంటకు 30 %–% 40 కి.మీ వేగంతో ఈదురు గాలులతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం) విభాగం ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, ఆ సమయంలో ఎలాంటి ప్రయాణాలు చేయవద్దని ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి సూచించారు. మండలాల వారీగా వర్ష సూచనను డీఆర్ఎఫ్ఎక్స్ ఖాతా, వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. వరద నీరు నిలిచినా, చెట్లు కూలినా, కొమ్మలు విరిగిపోయినా జీహెచ్ఎంసీ కంట్రోల్ రూం నంబర్ 040–21111111, డీఆర్ఎఫ్ నంబర్ 9000113667కు ఫోన్ చేయాలని సూచించారు. సాయంత్రం 4.40 నుంచి 6 గంటల వరకు, 6 తర్వాత వర్షం తగ్గే అవకాశం ఉందని సూచించారు. సాయంత్రం మరో గంటపాటు వర్షం కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఐటీ కంపెనీలు వర్ష సూచనను దృష్టిలో ఉంచుకుని షిఫ్ట్ టైమింగ్ మార్చుకోవాలని కోరింది. వర్షం సమయంలో బయటకు రావడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని కోరారు. వర్షం కురిస్తే ట్రాఫిక్‌కు అంతరాయం, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా వీలైనంత వరకు బయటకు రాకపోవడమే మంచిదని జీహెచ్ఎంసీ సూచిస్తోంది.

## స్వాతి మలివాల్ సంచలన ఆరోపణ




న్యూఢిల్లీ,ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో ఆయన వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడి చేసిన విషయం విదితమే. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ దాడి నేపథ్యంలో స్వాతికి శుక్రవారం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో దాదాపు మూడు గంటల పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆమె ముఖంలో అంతర్గత గాయాలైనట్లు తేలింది. మరోవైపు ఈ ఘటనపై స్వాతి మలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బిభవ్‌ను నిందితుడిగా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. అదేవిధంగా స్వాతి మలివాల్ నుంచి వాంగ్మూలం కూడా తీసుకున్నారు. ఈ వాంగ్మూలంలో స్వాతి సంచలన ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. బిభవ్ కుమార్ తనపై భౌతిక దాడికి పాల్పడటంతో పాటు, తన సున్నితమైన శరీర భాగాలపై అనేకసార్లు దాడిచేసి గాయపరిచాడని ఆరోపించింది. కాలితో తన్ని, కర్రతో కూడా బాదినట్లు, కడుపుపై బలంగా కొట్టినట్లు పోలీసులకు తెలిపింది. కాగా, ఈ ఘటనను జాతీయ మహిళా కమిషన్ సైతం సుమోటోగా తీసుకుంది. బిభవ్ కుమార్‌కు గురువారం సమన్లు జారీ చేసింది. శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా ఆదేశించింది. దాడి వ్యవహారంపై మలివాల్ ట్వీట్ చేశారు. ఈ ఘటనపై సరైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నానని, తన పట్ల జరిగింది చాలా దారుణమని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలో మహిళలకు రక్షణ కరువైందనీ, వారు ఎంత పెద్దవారైనా కూడా భంగపాటు తప్పడంలేదని, శాంతిభద్రతలు పూర్తిగా మృగ్యమైపోయాయని వాపోయారు. గత కొన్ని రోజులు తనకు చాలా భారంగా గడిచాయని, తన వ్యక్తిత్వ హననానికి ప్రయత్నిస్తున్న వారికి కూడా దేవుడి ఆశీస్సులు ఉండాలని అన్నారు. బిజేపీ వాళ్లు దీన్ని రాజకీయం చేయొద్దని కోరారు.

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మౌనం

మలివాల్‌పై దాడి ఘటనలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నోరువిప్పలేదు. గురువారం లక్నోలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. స్వాతి మలివాల్ ఘటనపై మీడియా ప్రశ్నించగా.. ఆయన స్పందించలేదు. ఆమ్?ఆద్మీ నేత సంజయ్ సింగ్ మాట్లాడుతూ, మణిపూర్‌లో కార్గిల్ యుద్ధవీరుడి భార్యను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ప్రధాని మోదీ ఇప్పటికీ నోరెత్తడం లేదని, వేలాది మంది మహిళలపై లైంగికదాడికి పాల్పడిన ప్రజ్వల్ రేవణ్ణను దేశం దాటించేందుకు బీజేపీ సహకరించిందని ఆరోపణలు చేశారు. జంతర్ మంతర్ వద్ద మహిళా రెజ్లర్లు ఆందోళన చేసినప్పుడు స్వాతి మలివాల్ అక్కడికి వెళ్తే ఆమె పట్ల పోలీసులు చాలా దురుసుగా ప్రవర్తించారని గుర్తు చేశారు.

## మిషన్ భగీరథ పేరుతో అతిగా ప్రచారం



నల్లగొండ,మే17: మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చివుంటే ఈ పాటికి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ భూతం అదుపులోకి వచ్చేది. కానీ బిఆర్ఎస్ పథకం ఆచరణ కన్నా ఆర్భాటపు ప్రచారానికి ప్రాధనాయం ఇచ్చింది. మిషన్ భగీరథతో నల్లగొండ ఫ్లోరైడ్‌ను తరిమికొట్టామని అబద్దాలు అతిగా ప్రచారం చేశారు. నిజానికి శుద్ద జలం పంపిణీ జరిగితే తప్ప ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేలా కనిపించడం లేదు. ఇంటింటికి నీరు వస్తేనే ఇది దూరం అవుతుంది. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం కాగలదు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు గత ప్రభుత్వం ప్రకటించి, ముష్టి లక్షలు కేటాయించింది. కానీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరలేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. అందులో రెండు టన్నల్స్‌కు 1950 కోట్లతో ఇపిసితో టెండర్ పిలిచి జేపీ అసోసియేషన్స్ వారితో ఒప్పందం జరిగింది. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు– చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమారు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు. దీనిపై ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి శ్రద్ద పెట్టాల్సి ఉంది.

## అవినీతి డబ్బును పేదలకు పంచుతాం ..మోదీ



న్యూఢిల్లీ,అవినీతి కేసుల్లో ఈడీ స్వాధీనం చేసుకుంటున్న డబ్బును పేదలకు తిరిగి పంచే అవకాశాలను అన్వేషిస్తున్నట్లు వెల్లడించారు ప్రధాని మోడీ దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందంటూ విపక్షాలు తరచూ ఆరోపణలు చేస్తున్ననేపథ్యంలో వారికి మోదీ గట్టిగా బదులిచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఈడీ నిరుపయోగంగా ఉండిపోయిందని ఆయన పేర్కొన్నారు . ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో నేడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, "గత ప్రభుత్వాల హయాంలో కొందరు వ్యక్తులు అధికార బలంతో తమ పదవులను దుర్వినియోగం చేసి పేదల సొమ్మును దోచుకున్నారు. ఆ డబ్బంతా తిరిగి వారికి చెందాలని కోరుకుంటున్నా. ఇందుకోసం న్యాయబృందం సలహా కోరుతాం. చట్టపరంగా మార్పులు చేయాల్సి వస్తే దానికీ వెనుకాడబోం. దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకున్న సొత్తును ఏం చేయాలో సలహా ఇవ్వాలని ఇప్పటికే న్యాయవ్యవస్థను కోరా" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ అంశంపై ప్రధాని మరోసారి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ లక్ష్యాన్ని పెట్టుకోవడానికి ప్రజలే కారణమన్నారు. మునుపెన్నడూ లేనంతగా బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని.. వాళ్లే తమలో విశ్వాసం నింపారని పేర్కొన్నారు.

400 సీట్ల టార్గెట్

కాగా, తమ పార్టీ బీజేపీ మూడోసారి కూడా అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించబోతుంది. మూడో దఫాలో పేదలు, యువత, మహిళలు, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తాను, కొత్త ప్రభుత్వంలో వారి కోసం నేను చాలా పెద్ద నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జూన్ 4 ఎంతో దూరంలో లేదు, తమ ప్రభుత్వం మరోసారి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇండియా కూటమిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒకవైపు దేశ ప్రయోజనాల కోసం బీజేపీ–ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంటే, మరోవైపు ఇండియా కూటమి దేశంలో అస్థిరత సృష్టించాలని చూస్తుంది. ఇలాంటి వారికి ఓటు వేసి తమ విలువైన ఓటును వృధా చేయకండి అని మోడీ అన్నారు. అలాగే, ఇండియా కూటమి అభ్యర్థి గెలిస్తే వారు మోడీని తిట్టడమే పనిగా పెట్టుకుంటారు. అలాంటి వాళ్ల వల్ల ఎలాంటి పనులు జరగవని తెలిపారు. 500 ఏళ్ల నిరీక్షణ తర్వాత రామమందిరం కల సాకారం అయింది. ఎందరో బలిదానాలు చేసిన తర్వాత మందిర నిర్మాణం జరిగింది. రామ్‌లాల్లను టెంట్ కింద చూసిన వారు ఎంతగానో బాధపడేవారు. మీ ఓటు వల్లే రామమందిర నిర్మాణం జరిగింది. బలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే ఇది సాధ్యమైంది. కానీ రామమందిరంపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కాంగ్రెస్ మార్చాలనుకుంటుంది. వారు వస్తే రామ్‌లల్లాను మళ్లీ టెంట్‌కు తరలిస్తారని మోడీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి కుప్పకూలడం కాయం అయిందని అన్నారు.

ఉచిత బస్సుతో మెట్రోలకు నష్టాలు..

చాలా రాష్ట్రాలలో అమలు చేస్తున్న ఉచిత బస్సుప్రయాణం వల్ల భారీగా మెట్రోలకు నష్టం వస్తుందన్నారు.. గణనీయంగా వాటి ఆదాయం పడిపోతున్నదని, దీనితో నిర్వహణ కష్టసాధ్యమవుతుందన్నారు.. అలాగే దీని ప్రభావంతో మెట్రో విస్తరణ కూడా నిలిచిపోయే ప్రమాదం ఉందని మోదీ అభిప్రాయపడ్డారు..

## బిజెపి కార్పొరేటర్ అరెస్టు

హైదరాబాద్: పోలింగ్ బూత్ లో రిగ్గింగ్ కు సంబంధించిన ఓ పాత వీడియోను గత వారం పెట్టినందుకు హైదరాబాద్ పోలీస్ సైబర్ క్రైమ్ యూనిట్ బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ ఊరపల్లి, ఇతరులను అరెస్టు చేసింది. హైదరాబాద్ లో ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికలలో బహదూర్ పురాలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి ఓ వీడియో క్లిప్ ను సర్క్యులేట్ చేశారు. శ్రవణ్ ఊరపల్లి

## సంపాదకీయం

**శనివారం 18-05-2024**

# రాముని బాటలో వీరు నడువగలరా?

లక్షల ఏండ్ల కిందట, త్రేతాయుగ పురుషుడిగా పుట్టిన దశరథాత్మజుడు శ్రీరాముడిని లోకాలు ఇంకా ఎందుకు గుర్తుంచుకున్నాయి? ఏ ఇతర మానవుడికి దక్కని ఆదరణ, గౌరవం, అభిమానం, ఆరాధన ఆయనకే ఎందుకు దక్కుతున్నాయి? ఇది అర్థం కావాలంటే, రాముడి వ్యక్తిత్వం అర్థం కావాలి. కండ్లు మూసుకొని రామ భజన చేయడమో, కండ్లు తెరచి రామకోటి రాయడమో కాదుబీ ఆ మనిషి జీవితం, జీవన విధానం, వ్యక్తిత్వ లక్షణాలు, గుణగణాలు తెలుసుకోవాలి. అటువంటి జీవనాన్ని అనుసరించాలి. ఆ గుణాలను కనీసం అనుకరించటానికి ప్రయత్నించాలి. మొట్టమొదటగా రామాయణం చెప్పిన గుణాలను గుర్తుచేసుకొని, ఆయన ప్రవర్తనను గమనించి, ఇప్పుడు మనం ఆ బాటను ఎంతవరకు అనుసరించగలమో చూద్దాం!రామాయణంలో రాముడి గుణాలను ఇలా వర్ణించారు. పరాక్రమవంతుడు, ధర్మం తెలిసినవాడు, కృతజ్ఞత కలవాడు, సత్యవంతుడు, దృఢ సంకల్పి, మంచి నడవడిక కలవాడు, సర్వ ప్రాణుల హితమునాచరించువాడు, విద్వాంసుడు, అసాధ్య కార్యములను సాధించగలడు, ఆహ్లాదమైన రూపం కలవాడు, ధైర్యం కలవాడు, కోపాన్ని జయించినవాడు, అసూయలేనివాడు, ఇంద్రియగ్రహం కలవాడు . 'రమయతీతి రామః' అంటే ఆనందం కలుగజేయువాడని అర్థం. ఇన్ని శుభ కల రాముని చరిత్ర నుంచి మనమేం పాఠాలు నేర్చుకోవాలి?మొట్టమొదటగా రాముని జీవితం నుంచి మనకు కనపడేది తల్లిదండ్రుల పట్ల ప్రేమ, గౌరవం. బాలుడిగా ఉండగానే తండ్రి పంపినప్పుడు విశ్వామిత్ర యాగ రక్షణకు వెళ్లాడు. తర్వాతి లక్షణం పరాక్రమం. యాగ రక్షణ జేసి, రాక్షసులను తరమడమే కాకుండా, శివధనస్సు సంధించి తన కంటే ఎంతో అనుభవజ్ఞులు, రాజులు చేయలేని పనిచేశాడు. ఇది ఆయన పట్టుదల, సంకల్పబలాలను సూచిస్తుంది. అన్ని పరిస్థితులూ బాగున్నప్పుడు అందరికీ ధైర్యముంటది. అంతవరకు సామ్రాజ్యంలో తల్లిదండ్రులు, యాగరక్షణ తర్వాత గురువు విశ్వామిత్రుడు తోడుగా ఉన్నారు. మరి పరిస్థితులు తారుమారైతే?ఆనందంగా సాగుతున్న జీవితంలో పట్టాభిషేకం ఇంకా సంతోషాన్ని, కీర్తిని తెచ్చిపెట్టే ఘట్టం. మరి చివరి నిమిషంలో తల్లి ప్రేమ పంచిన కైకేయి కోరికలకు కోపగించాడా శ్రీరాముడు? లేదు. అమిత ఆగ్రహంతో ఒళ్లు మరిచి తండ్రిని ఎదిరిస్తానన్న లక్ష్మణుడిని శాంతపరిచాడు. కానలకి వెళ్లాలన్న సవతితల్లికి మనఃపూర్వకంగా నమస్కరించి చిరునవ్వుతో తండ్రికి వీడ్కోలు పలికి సీత లక్ష్మణ సమేతంగా వనవాసానికి బయల్దేరాడు ఆ నిర్వికారుడు, ఇంద్రియాలను జయించిన ధీరుడు. బాహ్యంగా ఉన్న శత్రువులను జయించటం చాలామందికి సాధ్యమే.మరి అంతర్గత విరోధులైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలని జయించటం అంత తేలికా? రాజవుదామన్న కామం (కోరిక) లేదు, ఆ వసతి చెడగొట్టిన సవతి తల్లి మీద క్రోధం లేదు, అధికార లోభం లేదు, పరిపాలకుడి కీర్తి మీద మోహం లేదు, రాజు అయి తీరాలన్న మదం (అహం) లేదు, తన స్థానంలో నిలవబోతున్న తమ్ముడు భరతుడి మీద మత్సరం (అసూయ) లేదు! అరిషడ్ వర్గాలను జయించిన స్థితప్రజ్ఞుడు శ్రీరాముడు. అదీ మొదటి కారణం యుగయుగాలకి మానవులందరికీ ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడు నిలవటానికి. ఇక ధర్మరక్షుడిగా రాక్షసులను సంహరించటం అవలీలగా చేశాడు ఈ అమిత పరాక్రమవంతుడు. వేదాల్లో ప్రవచించిన సనాతన ధర్మాన్ని అనుసరించి, మంచి కోరని, మారని దురాత్ములను సంహరించాడు, ధర్మాత్ములని రక్షించాడు. నిజానికి సొంత అన్నదమ్ములైన వాలీ, సుగ్రీవులు ఆయనకు సంబంధీకులు కారు. కానీ అక్కడ అధర్మ ప్రవర్తనను ఖండించి, ధర్మ ప్రవర్తనను చూపించి సుగ్రీవుడికి పట్టం కట్టాడు.జాతి భేదం లేకుండా అందరినీ ఆదరించాడు. ప్రకృతిని ప్రేమించి చరిత్రలో ఒకే ధర్మం, ఒకే దార (భార్య) అని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాడు. శూర్పణక శృంగార చేష్టలకు చెదరలేదు. దూరమైన సతి తలపులలో బతికాడు. ఆమెను రక్షించటానికి సాహసంగా సముద్ర మథనం చేశాడు. లంకకు చేరి భీకర పోరు సలిపాడు. అయితే మంచి, చెడుల విచక్షణ మరవలేదు. రావణ, కుంభకర్ణుల సోదరుడు విభీషణుడిని ఆదరించాడు. ఈ రకమైన విచక్షణ ప్రపంచంలోని మానవులందరికీ ఆదర్శం. వేరే కులమో, మతమో, దేశమో అయినంత మాత్రాన అంతా చెడ్డవారే అనుకోవటం ఎంత తెలివి తక్కువతనమో చూపించాడు మానవులకు.తమకు ఆప్తుడైన జటాయువుకి ఎంత అభిమానంగా, గౌరవంగా కర్మకాండలు చేశాడో, శత్రువైన రావణుడికీ అంతే ఆదరంగా, గౌరవంగా కర్మకాండలు జరిపించి, విభీషణుడికి పట్టం కట్టాడు. మరి ఈ విచక్షణ, ధర్మ ప్రవర్తన మనుషులందరికీ ఆదర్శం కాదా! ఏ పరిస్థితుల్లోనైనా ధర్మం తప్పటం, భావావేశంలో పొల్లు మాట, తగని చేత చేయని పూర్ణ ధర్మ స్వరూపం అయోధ్య రాముడు.మరి ఈ గుణాలన్నీ ఒకసారి చర్విత చర్వణం చేశాక ఇప్పుడు మనం ఏం చేయాలి? అయోధ్య ఎవరిది? ఎవరికి అధికారం ఇవ్వాలి? ఎవ్వరు ఏం చేయాలి? నిజానికి మనం ఏదో చేస్తున్నామని భుజాలు చరచుకోనవసరం లేదు. అన్ని జరగవలసినట్టే జరుగుతాయి. మనం చేయవలసినదొక్కటే! ఏ దేశస్థులైనా, ఏ మతస్థులైనా, ఏ కులస్థులైనా, ఏ జాతివారైనా ఈ లోకాలలో ఉన్నవారందరూ శ్రీరాముడి వారసులే! సనాతన ధర్ములే! ఒకప్పుడు వివిధ రాజ్యాలుగా ఉన్న ప్రపంచంలో బతికి, వేద ఆధ్యాత్మికతను ఆదరించినవారే! కనుక, ప్రపంచం మళ్లీ వేద ధర్మంలోకి, సనాతన సంస్కృతిలోకి వెళుతోంది కనుక అయోధ్య రాముడి సందర్శనానికి అందరినీ ఆహ్వానిద్దాం. అదే మనం శ్రీరాముడికి చూపించే గౌరవం, అభిమానం.రాముని బాటలో వీరు నడువగలరా? లక్షల ఏండ్ల కిందట, త్రేతాయుగ పురుషుడిగా పుట్టిన దశరథాత్మజుడు శ్రీరాముడిని లోకాలు ఇంకా ఎందుకు గుర్తుంచుకున్నాయి? ఏ ఇతర మానవుడికి దక్కని ఆదరణ, గౌరవం, అభిమానం, ఆరాధన ఆయనకే ఎందుకు దక్కుతున్నాయి? ఇది అర్థం కావాలంటే, రాముడి వ్యక్తిత్వం అర్థం కావాలి.

# నిలకడలేని మమత!

బెంగాల్ :పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి,తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ నిలకడ లేని రాజకీయ వేత్త. ఆమె ఎప్పుడు ఎలా మాట్లాడతారో ఆమెకే తెలియదు. ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా ఇండియా కూటమిని ప్రతిపాదించింది తానేనని అంటారు. మళ్ళీ అదే నోటితో ఆమె తాను బెంగాల్‌లో ఆ కూటమిలో భాగ స్వామిని కాదనీ, ఆ కూటమికి బయటి నుంచి మద్దతు ఇస్తాననీ, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఆ కూటమి భాగ స్వామిగా ఉంటామని అంటారు. ఆమె వైఖరి ప్రతి పక్షాలను గందరగోళ పరుస్తోంది.మరో వంక బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఏ కూటమికి బలాన్ని చేకూరు స్తున్నది. అందుకే,కాంగ్రెస్ బెంగాల్ శాఖ అధ్యక్షుడు అధీర్ రంజన్ చౌదరి ఆమె మాటను నమ్మలేమంటూ ప్రకటన జారీ చేశారు. ఇండియా కూటమిపై ఆమె చేసిన ప్రకటనల కారణం గానే బీహార్ ముఖ్యమంత్రి, జనతా దళ్ (యు) నాయకుడు నితీశ్ కుమార్ కూటమికి గుడ్‌బై చెప్పి ఎన్‌డిఏ కూటమిలో చేరిపోయారు. ఇండియా కూటమి సారథ్యాన్ని తనకు అప్పగించాలన్నది మమత కోరిక. అయితే, ఆ మాట కూటమికి నేతృత్వం తనదేనని భావిస్తున్న కాంగ్రెస్ చెప్పడం లేదు. అందుకే, మమత మధ్యలో కాంగ్రెస్‌పై చిర్రుబుర్రు లాడ్తుతూ ఉంటారు. బెంగాల్‌లో ఇండియా కూటమిలో తమ పార్టీ భాగ స్వామి కాదని ఆమె ప్రకటించారు.అలాగే, బెంగాల్‌లో తమ పార్టీకి ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన ఉభయ కమ్యూనిస్టులతో పొత్తు లేదని ఆమె ఇదివరకే ప్రకటించారు. తన నాయకత్వాన్ని రాష్ట్రంలో ఎదురు లేకుండా చూసుకోవడం కోసం ఆమె అలా ప్రకటించి ఉంటారు. బీజేపీని ఆమె అంటరాని పార్టీగా పరిగణించడం లేదు. ఆ పార్టీలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హెూం మంత్రి అమిత్ షాలంటేనే ఆమెకు కిట్టదు. బెంగాల్‌లో బీజేపీకి చోటు ఇచ్చిం దే మమతా బెనర్జీ.ఆమె సాయంతో రాష్ట్రంలో కాలూనిన బీజేపీ ఇప్పుడు ఆమెను ముఖ్యమంత్రి పదవి నుంచి గద్దె దింపాలని చూస్తోంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో బీజేపీకి 30 స్థానాలు వస్తాయని అమిత్ షా ఢంకా భజాయించి మరీ చెబుతున్నారు. బెంగాల్‌లో వామపక్షాల పాలన కొనసాగినంత కాలం కమలనాథులు రాష్ట్రంలో అడుగు పెట్టేందుకు జంకేవారు. వచ్చే అసెంబ్లి ఎన్నికల్లో బెంగాల్‌లో అధికారం తమదేనని ధీమాగా చెబుతున్నారు.ఈ పరిస్థితి ఇలా మారడానికి మమతా బెనర్జీయే కారణ మన్నది వామపక్షాల ఆరోపణ. మూడున్నర దశాబ్దాల పాటు రాష్ట్రంలో తిరుగులేని విధంగా పాలన సాగిం చినవామప క్షాలను మట్టి కరిపించిన మమతా బెనర్జీ ఇప్పుడు బీజేపీ మతతత్వ ధోరణులకు వ్యతిరేకంగా తాను మాత్రమే పోరాడ గలనని ప్రకటించుకుం టున్నారు. లౌకిక వాదుల్లో చీలికను ఆసరాగా చేసుకుని బీజేపీ దేశమంతటా విస్తరిస్తోందన్న వాస వాన్ని అందరూ అంగీకరిస్తున్న వేళ



మమతా బెనర్జీ అనుసరి స్తున్న వైఖరి అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లిలో మార్క్సిస్టులకు ఒక్క స్థానం కూడా లేకుండా చేశానని ఆమె ఆనందిస్తూ ఉండవచ్చు. కానీ, తన పీఠానికి బీజేపీ ఎసరు పెడుతోందన్న వాస్తవాన్ని ఆమె గ్రహించలేక పోతున్నారు. మార్క్సిస్టు ఫ్రంట్ ప్రభు త్వాన్ని గద్దె దింపేందుకు ఆమె రాజీలేని సుదీర్ఘ పోరా టం చేసిన మాట నిజమే. దాని వల్ల సాధించిన ఫలితాన్ని బీజేపీ చేతుల్లో పెట్టేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారన్న మార్క్సిస్టుల ఆరోపణల్లో అసత్యం లేదు.బీజేపీతో ఆమెకు సైద్ధాంతిక వైరం లేదు.బెంగాల్‌లో సుదీర్ఘ కాలం మార్క్సిస్టు ఫ్రంట్ పాలన వల్ల పెద్ద పరిశ్రమలేవీ రాలే దని ఆమె అనేవారు.ఇప్పుడు కేంద్రంతో వైరం పెట్టుకో వడం వల్ల పరిశ్రమలేవీ రావడం లేదు. రాజకీయంగా తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలన్న యావ తప్ప ఆమెకు రాష్ట్ర ప్రయోజనాలు కూడా పట్టవు. అయితే, కేంద్రంలో మళ్ళీ బీజేపీ రాకుండా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడే అవకాశాలుంటే బయటి నుంచి మద్ద తు ఇస్తానంటూ సన్నాయి నొక్కులు ప్రారంభించారు. హిందీ రాష్ట్రాల్లో కోల్పోయే స్థానాలను బెంగాల్‌లో రాబట్టుకుని తమ లక్ష్యమైన400 సీట్లను సాధించాలని కమలనాథులు ప్రయత్నిస్తున్న వేళ,ఇండియా కూటమి అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కడివన్న తార్కి కతను కూడా ఆమె అంగీకరిస్తున్నట్టు లేదు. ఇండియా కూటమి నేతృత్వం తమ పార్టీదేనని కాంగ్రెస్ ధీమాగా ఉంది.ఈ నేపథ్యంలో ఒక వేళ ఇండియా కూటమికి మెజారిటీ వస్తే ఆ కూటమికి బయటి నుంచైనా మమత మద్దతు ఇస్తారా? అన్నది అనుమానమే. అందుకే, కాంగ్రెస్ బెంగాల్ శాఖ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి మమత మాటలను నమ్మలేమన్నారు. నిలకడ లేని వైఖ రి వల్ల ఆమె మిత్ర ప క్షాల విశ్వసనీయతను కోల్పోయారు.

# నిరంకుశత్వానికి చెంపదెబ్బ




న్యూఢిల్లీ,న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టు చెల్లదని, ఆయనను తక్షణమే విడుదల చేయడానికి దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యవాదులకు గొప్ప ఊరట. బిజెపి ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు లాంటి తీర్పు. ప్రబీర్‌పై బనాయించిన కేసులకు సంబంధించి దర్యాప్తు సంస్థ ఏ ఒక్క ఆధారమూ చూపలేకపోయిందని జస్టిస్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం. అరెస్టు, రిమాండు విధింపు వంటి అన్ని సందర్భాల్లోనూ పోలీసులు కనీస నియమాలను పాటించలేదని, మునుపటి తీర్పుల నిర్దేశాలను తుంగలో తొక్కారని ఘాటుగా వ్యాఖ్యానించింది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ట్రయల్ కోర్టు బెయిలు ఇవ్వడంతో– బుధవారం రాత్రి తీహార్ జైలు నుంచి విడుదలైన 74 ఏళ్ల ప్రబీర్ పుర్కాయస్థ %–% తన అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా పోరాడిన జర్నలిస్టులకు, ప్రజాసంఘాలకు, ప్రగతిశీల శక్తులకు ధన్యవాదాలు తెలిపారు. "నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సుదీర్ఘ కాలంగా పోరాడుతున్నాను. ఇకపై కూడా అంతే పట్టుదలతో పోరాటం కొనసాగిస్తాను." అంటూ చెరగని చిరునవ్వుతో పిడికిలెత్తి ప్రకటించటం ఆయనలోని ధీరోదాత్తతను ప్రతిబింబిస్తోంది.ఈ కేసు నిరాధారమైనదని, నిలవదని, ప్రభుత్వ నిర్బంధంలో డొల్లతనం ఎప్పుడో ఒకప్పుడు బయటపడక తప్పదని మోడీ షా ద్వయానికి తెలియనిది కాదు. అయినా, ప్రశ్నించేవారిని భయపెట్టాలని అక్రమ నిర్బంధానికి బరి తెగించింది. అమెరికాకు చెందిన 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక ఆగస్టులో రాసిన తలాతోకా లేని కల్పిత కథనాన్ని ఊతంగా చేసుకొని, కుట్రకు ఉసిగొలిపింది. ప్రఖ్యాత విద్యా విశ్వాలయం జెఎన్‌యులో 70వ దశకంలోనే ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి, ప్రజా పాత్రికేయుడుగా తనను తాను అంకితం చేసుకున్న ప్రబీర్ నిష్కళంక జీవితం తెరచిన పుస్తకం. అలాంటి జర్నలిస్టుపై దేశ వ్యతిరేక చర్యలు జరుగుతున్నట్టుగా న్యూయార్క్‌టైమ్స్ కట్టుకథలు అల్లింది. కేంద్ర ప్రభుత్వం దానిని సాకుగా చూపి, న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న జర్నలిస్టుల ఇళ్లపై ఏకకాలంలో దాడులు చేయించి, భయోత్పాతం సృష్టించింది. ల్యాప్‌టాపులను, కంప్యూటర్లను స్వాధీనం చేసుకుంది. ప్రబీర్ పుర్కాయస్థను, హెచ్‌ఆర్ విభాగం మేనేజర్ అమిత్ చక్రవర్తిని అరెస్టు చేసి నిర్బంధించింది. ఢిల్లీ కోర్టునా ఎఫ్‌ఐఆర్ కాపీని నిందితులకు కానీ, ఆయన కుటుంబ సభ్యులకు గానీ ఇవ్వలేదు. న్యూస్ క్లిక్ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసింది. అందులో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ జడిసిపోయి, ఆధారం కోల్పోయారు, న్యూస్‌క్లిక్ మూత పడిపోవాలని తలపోసింది.ఒక సాధారణ వెబ్ న్యూస్ పోర్టల్‌పై కేంద్రానికి ఇంత కక్ష ఎందుకంటే ఢిల్లీ సరిహద్దుల్లో వీరోచితంగా సాగిన రైతుల ఉద్యమానికి న్యూస్‌క్లిక్ సంఘీభావంగా నిలిచింది. రైతుల పోరాటంలో న్యాయం లేదని అనేక వ్యాసాలూ, కథనాలూ ప్రచురించింది. ఇది మోడీ ప్రభుత్వం– చైనా అనుకూలమైన అమెరికా ప్రచారం కోసం న్యూస్‌క్లిక్‌కి విదేశీ నిధులు అందుతున్నాయంటూ పత్రిక అడ్డగోలు కథనాన్ని అడ్డం పెట్టుకొని, నిరంకుశ చర్యలకు పాల్పడింది. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాసిన, ప్రసారం చేసిన మీడియా సంస్థలన్నింటిపైనా ఇలాంటి అణచివేతనే ప్రయోగించింది. ఎన్డీటీవీని అక్రమ పద్ధతుల్లో బిజెపి అనుకూల శక్తులు స్వాధీనం చేసుకున్నాయి. బిబిసి, దైనిక్ భాస్కర్, ది వైర్ వంటి మీడియా సంస్థలపై వేధింపులూ సాధింపులూ సాగాయి. అనేకమంది ప్రజా ఉద్యమకారులపై నిరంకుశమైన ఉగ్రవాద నిరోధక చట్టం (ఉపా) ప్రయోగించి, ఎలాంటి విచారణ లేకుండా ఏళ్లకు ఏళ్లు జైలులో నిర్బంధిస్తోంది. ఈ నిరంకుశ ధోరణులపై ఇటీవల సుప్రీంకోర్టు వేస్తున్న మొట్టికాయలతో బిజెపి ప్రభుత్వానికి తలబొప్పి కడుతున్నా– దాని తీరు మారటం లేదు.ప్రశ్నకు, భిన్నాభిప్రాయానికి జడిసే పాలకులు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించిన సందర్భాలు గతంలోనూ చాలా ఉన్నాయి. ఏకపక్ష ధోరణితో మూకస్వామ్యానికి తెర తీసిన పాలకులు చరిత్ర చెత్త బుట్టలో కలిసిపోయారు. ప్రజల భావోద్వేగాల్లో ముంచెత్తి, బోర్డులకు సేవ చేయటమే ప్రధాన అజెండాగా సాగుతున్న బిజెపి పాలకులకూ అలాంటి గతే పడుతుంది!

# ఆదురుగగాలుతో పలుచోట్ల విద్యుత్ అంతరాయం

హైదరాబాద్, తెలంగాణలోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసాయి. హైదరాబాద్ నగరంలో కుండపోత వర్షం కురిసింది. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గచ్చిబౌలి, కూకట్‌పల్లి, నిజాంపేట్, హైదర్‌నగర్, బాచుపల్లి, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, బేగంపేట్, ప్యారడైజ్, చిలకలగూడ, అల్వాల్, జవహర్‌నగర్, మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, నాగారం, కుత్బుల్లాపూర్, చింతల్, షాపూర్‌నగర్, గాజులరామారం, సూరారం, బహదూర్‌పల్లి, షేక్‌పేట, రాయదుర్గం, పంజాగుట్ట, బోరబండ, రెహమత్‌నగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏకధాటిగా బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షానికి భారీ వృక్షాలు నేలకూలాయి. వర్షానికి జనజీవనం స్థంభించింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లోనూ వర్షం కురుస్తోంది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, కోకాపేట్, హిమాయత్ నగర్, బండ్లగూడ తదితర ప్రాంతాల్లో చిరుజల్లులు మొదలయ్యాయి. మరోవైపు, వచ్చే 5 రోజులపాటు రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురువారం మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ ఐదు రోజుల పాటు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో హెచ్చరికలను జారీ చేసింది. బుధవారం తూర్పు విదర్భ దాని పరిసర ప్రాంతాలలో కొనసాగిన ఆవర్తనం గురువారం మధ్యప్రదేశ్ నైరుతి ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు పేర్కొంది. రాష్ట్రంలోకి క్రింది స్థాయి గాలులు ప్రధానంగా ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్నట్లు పేర్కొంది.

# మే31న కేరళను తాకనున్న తొలకరి

హైదరాబాద్, మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది జూన్ కన్నా ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 31నే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది..వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు– సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. ఈనెల 31నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు నష్టపోయారు. వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి. కొన్ని చిరుజల్లులు కురిపించడంతో ఆశగా పంటలు వేసి ఆకాశం వైపు ఎదురుచూడటమే పనైపోయింది. వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయి. రైతులు ఆ పంటలను దున్ని మళ్లీ నాటుకోవాల్సి వచ్చింది. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలినాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు.ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. అదునులోనే పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. గతేడాది మిగిల్చిన పంట నష్టాలను సైతం ఈసారి పూడ్చుకోవాలని వరుణ దేవుడిని వేడుకుంటున్నారు.

# డీఎంహెచ్‌ఓ లక్ష్మణ్ సింగ్ వ్యవహారం

కామారెడ్డి, మహిళ మెడికల్ ఆఫీసర్లను కామారెడ్డి జిల్లా డీఎంహెచ్‌ఓ లక్ష్మణ్ సింగ్ లైంగిక వేధింపుల ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఈ ఘటనపై సర్వత్రా నిరసనలు వస్తున్నాయి. కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ క్రమంలో డీఎంహెచ్‌ఓ లక్ష్మణ్ సింగ్ పై దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళా మెడికల్ ఆఫీసర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద 7 కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. తమను ఏడాదిన్నర కాలంగా లైంగికంగా వేధిస్తున్నట్లు ఫిర్యాదులో మహిళ మెడికల్ ఆఫీసర్లు పేర్కొన్నారు. డీఎంహెచ్‌ఓ లక్ష్మణ్ సింగ్‌ను దేవునిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కామారెడ్డి డీఎంహెచ్‌ఓ లక్ష్మణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏడాది కాలంగా తమను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడంటూ మహిళ మెడికల్ ఆఫీసర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర వైద్య శాఖ అధికారులు విచారణ చేపట్టారు. వివాదాస్పద వ్యాఖ్యలు, వేధింపుల ఘటనపై డీఎంహెచ్‌ఓపై ఉన్నతాధికారులు సైతం ఫైర్ అయ్యారు. లైంగిక వేధింపుల ఘటనపై డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ అడిషనల్ డైరక్టర్ అమర్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ విచారణలో తమను లైంగికంగా వేధింపులకు గురి చేశారని 10 మందికి పైగా మహిళా మెడికల్ ఆఫీసర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కామారెడ్డి డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్, సూపరింటెండెంట్ శ్రీనునాయక్‌ను బుధవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లక్ష్మణ్ సింగ్, శ్రీనునాయక్‌పై తాజాగా మరికొందరు పీహెచ్‌సీల మహిళా మెడికల్ ఆఫీసర్లు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరు అధికారులపై 354, 354 డీ, 509 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్, సూపరింటెండెంట్ శ్రీనునాయక్ తనిఖీల పేరిట వస్తూ తమను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారంటూ జిల్లాలోని పలు పీహెచ్‌సీలకు చెందిన 21 మంది మహిళా మెడికల్ ఆఫీసర్లు 10 రోజుల కింద వైద్యారోగ్య శాఖకు ఫిర్యాదు చేశారు. 'పీహెచ్‌సీకి వచ్చినప్పుడు డీఎంహెచ్‌వో పక్కన కూర్చొమనేవారు.. కూర్చోకపోతే పనిలో లోపాలు వెతికి వేధించేవారు. ఫోన్ చేసి మరీ సంసారం జీవితం ఎలా సాగుతుందంటూ అభ్యంతరకరంగా మాట్లాడేవారు' అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏడీహెచ్ అమర్‌సింగ్ నాయక్ బుధవారం కామారెడ్డి డీఎంహెచ్‌వో కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఇరు వర్గాలను పిలిపించి.. వారితో మాట్లాడారు. విషయం తెలిసి స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అక్కడికి చేరుకోగా.. వేధింపుల విషయాన్ని పలువురు మహిళా ఉద్యోగులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా విచారణ జరుగుతోందని ఎమ్మెల్యే తప్పుబట్టారు. బాధిత మహిళా ఉద్యోగులతో పాటు మరికొందరు అధికారులూ ఇక్కడికి రావాలన్నారు. డీఎంహెచ్‌వో, సూపరింటెండెంట్‌ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా వీరు ఉద్యోగాల నియామకాలు, డిప్యుటేషన్ల విషయంలోనూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఏడీహెచ్ అమర్‌సింగ్.. డీఎంహెచ్‌వోతో పాటు ఇతర ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ అంశాన్ని రికార్డు చేశానని, విచారణ నివేదికలో వాటిని పొందుపర్చి.. ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# లబ్ధిదారుల ఖాతాల్లోనగదు జమ

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ముందు రాజకీయ దుమారానికి కారణమైన డీబీటీ పథకాల నిధుల విడుదల ప్రారంభమైంది. దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను ప్రభుత్వం ఇచ్చింది. బుధవారం నుంచి నిధులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు పేర్కొంది. బుధవారం ఒక్కరోజే లబ్దిదారుల ఖాత్లాలో నిధులు జమ చేశామని ప్రభుత్వం వెల్లడించింది. ఆసరా పథకం కింద 1480 కోట్ల రూపాయలు విద్యాదీవెన కింద 502 కోట్లు విడుదల చేశారు. అన్ని పథకాలకు త్వరలోనే పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. రెండు మూడు రోజుల్లో అన్ని పథకాలకు నిధుల విడుదల పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. జనవరి నుంచి వివిధ పథకాలకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం పోలింగ్‌కు రెండు రోజుల ముందు విడుదల చేయాలని ప్రయత్నించింది. దీనిపై ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పింది. ఇలా నిధులు విడుదల చేస్తే కచ్చితంగా ఎన్నికలపై ప్రభావం చూపినట్టు అవుతుందని అభిప్రాయపడిందని పేర్కొంది. ఈ వివాదం కోర్టు వరకు వెళ్లింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలపై వైసీపీ సానుభూతిపరులు, పథకాల లబ్దిదారులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఒక్కరోజు సమయం ఇచ్చి లబ్దిదారుల ఖాతాల్లో నగదు వేయాలని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడా ప్రచార ఆర్భాటాలు లేకుండా సైలెంట్‌గా పక్రియ పూర్తి చేయాలని తెలిపింది. నాయకులు కూడా దీనిపై ఎలాంటి ప్రకటనలు చేయొద్దని ఆదేశించింది. దీనిపై కూడా ఎన్నికల సంఘం అనేక అనుమానాలు వ్యక్తం చేసింది. ఇన్ని రోజుల నుంచి ఇవ్వకుండా ఇప్పుడే ఇవ్వడానికి కారణాలు చెప్పాలని, అసలు అంత డబ్బులు ఇప్పుడు ఎక్కడ సర్దుబాటు చేస్తున్నారని ప్రశ్నించింది. ఎన్నికల సంఘం అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో పోలింగ్‌కు ముందు రోజు పడాల్సిన నిధులు ఖాతాల్లో జమ కాకుండా పోయాయి. అయితే కోర్టులో వాదన సందర్భంగా పోలింగ్ తర్వాత రోజు నుంచి లబ్దిదారుల ఖాతాల్లో వేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. దీంతో పోలింగ్ ముగియడంతో నిధుల పంపిణీ మొదలైంది.

# దారుణం...

అమరావతి, ఓటరు తీర్పు ఇవిఎంలలో నిక్షిప్తమైంది. ఫలితాల వెల్లడి వరకు సంయమనం పాటించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ముఖ్య బాధ్యత. ఎన్నికల అనంతరం ఘర్షణలు వాంఛనీయం కాదు. ఏ పార్టీ వారైనా ఇలాంటి ఘటనలతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయరాదు. దాడులు, దహనాలు, తగులబెట్టడాలు క్షమించరాని నేరం. ఇందులో ఏ పార్టీ వారు ఉన్నా కఠినంగా శిక్షించాల్సిందే. గతంలో ఎప్పుడూ లేనంతగా ఎపిలో సుమారు 82శాతం పోలింగ్ జరగడం విశేషం. అలాగే సంక్రాంతి పండగకు తరలివచ్చినట్లుగా ఓటర్లు ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చి ఓటేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. రాష్ట్రంలో భిన్న వాతావరణం ఉందని, చాలా చోట్ల తీవ్ర ఎండలు లేదంటే పిడుగులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ, పోలింగ్ కేంద్రాల వద్ద సరైన సదుపాయాలు లేకున్నా... ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడం గమనించాం. ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల ఉన్న విశ్వాసాన్ని, గౌరవాన్ని, చైతన్యాన్ని ఇది తెలియజేస్తుంది. ఎన్నికల యజ్ఞంలో కీలక ఘట్టమైన పోలింగ్ సోమవారం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ, 175 శాసనసభ స్థానాల్లో కొన్ని హింసాత్మక సంఘటనలు, అక్కడక్కడ కొద్దిపాటి ఉద్రిక్తతలు మినహా ఓటింగ్ సజావుగా జరిగింది. అయితే ఎన్నికల అనంతర హింస కూడా ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి ఘటనలు మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు, పార్టీలు సంయమనంతో ఉండాలి. ఎక్కడా రీపోలింగ్ అవసరం ఉండకపోవచ్చని ఎన్నికల సంఘం ప్రాథమికంగా పేర్కొన్నట్లుగానే జరిగింది. ఇవిఎంల మొరాయింపు, తమ ఓట్లు జాబితాల్లో లేవన్న ఫిర్యాదులు గతంతో పోల్చితే తక్కువే. ఎ.పి. వ్యాప్తంగా 4.14 కోట్ల ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోగా, మహిళా ఓటర్లు 2.10 కోట్లు కాగా పురుషులు 2.02 కోట్లు. పురుషుల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం ఒక విశేషం కాగా పోలింగ్ కేంద్రాల వద్ద స్త్రీలు బారులు తీరడం అంతకంటే పెద్ద విశేషం. పోలింగ్ సమయం సాయంత్రం ఆరు గంటలకు ముగియగా, అప్పటికి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశాన్ని కల్పించించారు. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 3,500 పోలింగ్ కేంద్రాల్లో క్యూలో ఉన్న వారి ఓటింగ్ పూర్తయ్యేసరికి రాత్రి పదిగంటలు దాటింది. కొన్నిచోట్ల అర్థరాత్రి 12 గంటల వరకు ఓటేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో 78.41 శాతం ఓట్లు పోలయ్యాయి. 2019లో 79.64 శాతం పోలింగ్ నమోదైంది. ఇప్పుడు 82శాతం ఓటింగ్ జరిగింది. గతం కంటే పోలింగ్ శాతం భారీఆ పెరిగింది. ఇది ఎవరికి అనుకూలమో అన్నది ఓట్ల లెక్కింపు రోజు తెలుస్తుంది. పోలింగ్ పెరగడం రాష్ట్రంలో ప్రభుత్వ మార్పునకు సంకేతమని టిడిపి కూటమి చెబుతుండగా, పథకాల లబ్దిదారులు ఓటెత్తారని వైసిపి విశ్లేషిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ తమకు అనుకూలమంటే, పట్టణాల్లో తమకే అనుకూలం అని ఊహాగానాలు చేస్తున్నారు. ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాల్లో 2,387 మంది, లోక్‌సభ స్థానాల్లో 454 మంది పోటీ చేస్తున్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న చేపడతారు. పోలింగ్ ముగిసినప్పటికీ ఫలితాలు వెల్లడి కావడానికి, తమ భవితవ్యం తేలడానికి అభ్యర్థులు, పార్టీలు ఇంకా మూడు వారాలు వేచి చూడాలి. అప్పుడే ఓటరు తీర్పు బహిర్గతమవుతుంది. రాష్ట్రంలో వైసిపి, టిడిపి,జనసేనాబిజెపి కూటమి, కాంగ్రెస్, వామపక్షాలు, ఆప్, ఇండియా వేదిక అభ్యర్థులు పోటీలో ఉన్నారు. త్రిముఖ పోటీ ఉండటంతో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. అయితే పోస్టల్ బ్యాలెట్ విషయంలోనూ తీవ్ర లోపాలు కనిపించాయి. పోలింగ్ రోజున అనంతపురం, మాచర్ల, తెనాలి సంఘటనలపై సీరియస్‌గా తీసుకున్నట్లు ఇ.సి. వెల్లడించింది. ఎ.పి. వ్యాప్తంగా పోలింగ్ సందర్భంగా 120 హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయనీ తెలిపింది.

## మహానాడు కార్యక్రమానికి బ్రేక్

అమరావతి,ప్రతీ ఏటా పండుగలా జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమానికి ఈసారి కాస్త బ్రేక్ పడింది. అందుకు ఎన్నికల పలితాలే కారణం. ఈనెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు జరగాల్సి ఉంది. అయితే జూన్ 4న ఎన్నికల ఫలితాలు, అందుకు ఏర్పాట్లు, అనంతరం ప్రభుత్వం ఏర్పాటు హడావుడి ఉండటంతో వాయిదా వేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ విషయాన్ని టెలికాన్ఫరెన్స్‌లో అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అయితే మహానాడు మాదిరిగా అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్‌కు నివాళి, పార్టీ జెండాలు ఎగురవేయడం, రక్తదాన శిబిరాలు యధావిధిగా ఉంటాయని అధినేత చెప్పారు. తిరిగి ఎప్పుడు మహానాడు నిర్వహించాలి?.. తేదీలపై మరోసారి ప్రకటన చేద్దామని టీడీపీ చీఫ్ పేర్కొన్నారు. తాడిపత్రిలో టీడీపీ సానుభూతిపరులపై డీఎస్పీ చైతన్య చేసిన దాడిపై చంద్రబాబు సీరియస్ అయ్యారు. అతను రాజంపేట నుంచి తాడిపత్రి ఎలా వచ్చారని బాబు ప్రశ్నించారు.. డీఎస్పీ ఆగడాలు, దౌర్జన్యకాండపై ఎన్నికల కమిషన్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని పార్టీ నేతలకు

# అక్కడే..ఫోకస్! ఆ నాలుగింటిపైనే జనం ఆసక్తి...

హైదరాబాద్,అవును దేశ వ్యాప్తంగా 543 లోక్?సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే నాలుగు విడతల్లో 379 స్థానాలకు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. మరో 3 విడతల్లో మిగిలిన స్థానాలకు ఎన్నికలు జరగున్నాయి. కాగా, ఈ నెల 13న దేశ వ్యాప్తంగా జరిగిన నాలుగో విడతలో 96 లోక్?సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో హైదరాబాద్ లోక్‌సభ స్థానం అందరి దృష్టిని ఆకర్షించింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఈ స్థానం అందరిని తనవైపు చూపు తిప్పుకునేలా చేసింది.

రాహుల్ పోటీ చేసే రెండూ కీలకమే..

కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ పోటీ చేసిన వాయనాడ్, రాయబరేలితో పాటు బీజేపీ అభ్యర్థి పోటీ చేసిన తమిళనాడులోని కోయంబత్తూర్ స్థానాలపై కూడా అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. ఇప్పటికే కోయంబత్తూర్?లో మొదటి విడత ఎన్నికలు జరిగాయి. ఇక్కడి నుంచి బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై పోటీ చేశారు. ఆయన గెలుపుపై బెట్టింగ్స్ పెద్ద ఎత్తున నడుస్తున్నాయి. అటు వాయినాడ్ నుంచి రెండో విడతలో భాగంగా కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ పోటీ చేశారు. ఇక్కడ ఆయనకు ప్రత్యర్థులుగా సీపీఐ నుంచి అన్నీ రాజాతో పాటు బీజేపీ ఆ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రన్ గట్టి పోటీ ఇచ్చారు. ఈ స్థానంపై కూడా దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.మరోవైపు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న మరో స్థానం ఉత్తర ప్రదేశ్‌లోని రాయబరేలి. గత ఎన్నికల వరకు పోటీ చేసిన అమేథీ నుంచి కాకుండా.. తన తల్లి, నాయనమ్మ, తాత ప్రాతినిథ్యం వహించిన రాయబరేలిని రాహుల్? ఎంచుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు రాహుల్ రాయబరేలితో పాటు వాయనాడ్ నుంచి గెలిస్తే ఏ లోక్ సభ నియోజకవర్గాన్ని ఉంచుకుంటానేది హాట్ టాపిక్‌గా మారింది.

అలా అయితే.. ప్రియాంక బరిలో దిగేనా

ఒకవేళ రాహుల్? గాంధీ రెండు చోట్ల గెలిస్తే.. రాయబరేలికి రాజీనామా చేసి తన చెల్లెలు ప్రియాంక వాద్రాను బరిలో దింపాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. మరోవైపు 2014 వరకు తనకు కంచుకోటగా ఉన్న అమేథీ బరిలో తన కుటుంబానికి సన్నిహితుడైన శర్మను బరిలో దించారు. అక్కడ బీజేపీ తరుపున స్మృతి ఇరానీ రెండోసారి ఈ స్థానం గెలవాలనే పట్టుదలతో పనిచేస్తున్నారు. ఇక ఇక్కడ ఫలితం ఎలా ఉండబోతుందో వేచి చూడాల్సిందే.

టఫ్ ఫైట్ ఇచ్చిన మాధవీలత..

ఈ మూడు లోక్?సభ సీట్లతో పాటు హైదరాబాద్ లోక్?సభ స్థానంపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొనేలా చేశారు బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత. తన ప్రచారంతో ఒవైసీకి ముచ్చెమటలు పట్టించారు. ఎన్నడూ గుడిముఖం చూడని ఒవైసీని గుళ్ల వైపు పరిగెత్తాలా చేశారనే ప్రచారం ఉంది. అయితే.. బీజేపీ అధిష్ఠానం మాధవీలతను దించడం వెనక పెద్ద గ్రౌండ్ వర్క్ చేసినట్టు తెలుస్తోంది. ఆమె అప్పటికే తన లోక్ సభ నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలతో ప్రజల్లో వెళ్లారు. అయితే.. ఎన్నికల ఫలితాల తర్వాత మొత్తంగా ఒవైసీకి కోటకు బీటలు




వారేలా చేస్తారా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా ఈ నియోజకవర్గంలో ఎవరు గెలిచినా.. టఫ్ ఫైట్‌లో తక్కువ మార్జిన్‌తో బయటపడతారనేది రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

పెద్ద మొత్తంలో నకిలీ ఓట్ల తొలగింపు..

ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో దాదాపు 5 లక్షల బోగస్ ఓట్లు తొలిగించారు. ఇలా తొలిగించిన ఓట్లలో అత్యధిక శాతం మజ్లిస్ ప్రభావిత ప్రాంతాల్లో ఉండటంతో రాబోయే ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యే అవకాశం లేకపోలేదని ఆ పార్టీ నేతల్లో కలకలం నెలకొంది.. హైదరాబాద్ పరిధిలో దాదాపు ఇంత పెద్ద మొత్తంలో నకిలీ ఓట్లను తొలిగించడం అనేది ఓ రికార్డు అనే చెప్పాలి. తన లోక్‌సభ పరిధిలో ఇన్ని లక్షల బోగస్ ఓట్లను తొలిగించినా ఒవైసీ కిక్కురుమనకుండా ఉండటం వెనక ఆయన ఓటమి భయాన్ని సూచిస్తోందనే వాదన కూడా ఉంది.

పాతబస్తీలో ఫుల్ రెస్పాన్స్..

మరోవైపు మాధవీలత ప్రచారానికి ఊహించిన రేంజ్‌లో పాతబస్తీ లాల్ దర్వాజా, సుధా టాకీస్ ప్రాంతాల్లో రెస్పాన్స్ రావడం ఆమెకు మాంచి బూస్ట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఓల్డ్ సిటీలో లాల్ దర్వాజా,సుధా టాకీస్, రాజన్న బావి, హరిబౌలి, గౌలిపురా, ఛత్రినాక, దూద్ బౌలి, మలక్ పేట, మాదన్న పేట, ఉప్పుగూడ జియా గూడ, మంగళ్ హాట్ వంటి ప్రాంతాల్లో హిందూ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఈ సారి ఈ ఓట్లన్నీ గంపగుత్తగా మాధవీలతకు పడే అవకాశాలు ఉన్నాయనే వాదన కూడా వినిపిస్తోంది.

అసాధ్యమేమీ కాకపోవచ్చు..

ముఖ్యంగా పాతబస్తీలో ఎక్కువ మంది చిరు ఉద్యోగులు మాధవీ లత ప్రసంగాలు వినడానికి సెలవులు పెట్టి మరి వచ్చినట్టు తెలుస్తోంది. మొత్తంగా ఒవైసీని భయపెట్టే సివంగి వచ్చిందని అందరూ చెప్పుకున్నారు. ఇక.. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో ఉత్తర ప్రదేశ్ తరహా పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చర్యలు తీసుకున్నట్టు సమాచారం. ఏది ఏమైనా నకిలీ ఓట్లు తొలిగింపుతో పాటు 2 శాతం అటు వైపు ఓట్లు పడినా.. మాధవీ లతా హైదరాబాద్ స్థానంలో సంచలనం సృష్టించడం ఖాయం అని అనలిస్టులు అంచనా వేస్తున్నారు.

# కాంగ్రెస్ కలలు ఫలించేనా !



న్యూఢిల్లీ,కాంగ్రెస్ పార్టీలోఆత్మవిశ్వాసం పెరుగుతోంది. ఇండియా కూటమి విజయం సాధిస్తుందన్న ధీమాతో నేతలు ఉన్నారు. ఇండియా కూటమి నేతల్లో సైతం ఆత్మ విశ్వాసం పెరిగింది. కాంగ్రెస్ నేతలు కూడా ఇక ప్రభుత్వం తమదే అన్న ధీమాలో ఉన్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కనుక ప్రజలకు ఆ మాత్రం విశ్వాసం కల్పించాల్సిందే. లేకుంటే ప్రజలు కూడా నమ్మరు. ఇప్పటికే నాలుగు విడతల ఎన్నికలు ముగిశాయి. మరో మూడు విడుతల్లో ఎన్నికలతో జూన్ 1న పోలింగ్ ముగియనుంది. ప్రజలు కాంగ్రెస్‌ను ఏ మేరకు నమ్మారన్నది జూన్ 4న ఫలితాల్లో తేలనుంది. వారి విధానాలు ప్రజలకు చేరాయా...కాంగ్రెస్‌ను నమ్మవచ్చా లేదా అన్నది కూడా తేల్చనున్నారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలిలో పోటీ చేస్తున్నారు. అమేథీలో పోటీకి వెనుకంజ వేశారు.అలాగే వయనాడ్ ఎన్నిక ముగిసిన తరవాతనే రాయబరేలి ని ఎంచుకోవడం గమనించవచ్చు. ఎందుకంటే ఎక్కడో భయం వెన్నాడుతోంది. ఇంతకాలం తమకు బడుగుబలహీన వర్గాలు,మైనార్టీలు అండగా ఉన్నారని భావించినా గత రెండు ఎన్నికల్లో బొక్కబోర్లా పడ్డది. రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే పరాభవం ఎదురయ్యింది. ఈ క్రమంలో బిసి గణన, రిజర్వేషన్ల అంశం నెత్తికెత్తుకుంది. ఈ వర్గాలను నమ్మించడానికి ఇంతకన్నా వేరు మార్గం కాంగ్రెస్ ముందు లేదు. అలాగే దేశవ్యాప్తంగా మళ్లీ బలం పుంజుకోవడానికి, దూరమైన వర్గాలను దగ్గరకు చేర్చుకునేందుకు పాదయాత్రలు, ఆందోళనలకు శ్రీకారం చుట్టింది. ఈక్రమంలో కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు రాహుల్ పాదయాత్ర చేపట్టారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలపై పోరాటాలు ప్రారంభించారు. ప్రజల్లో ఈ అంశాలపై చర్చించారు. మొత్తంగా ఇంత కాలం ప్రజలకు దూరంగా ఉంటూ వచ్చిన కాంగ్రెస్ గత రెండేళ్లలో అనే కార్యక్రమాలు, ఆందోళనల ద్వారా ప్రజలకు చేరువ కావాలన్న సంకల్పంతో మళ్లీ అధికారం కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. ఇండియా కూటమిలో అన్ని పార్టీలు మనస్ఫూర్తిగా చేరకున్నా..ఉన్న పార్టీలను కలుపుకుని పోవడం కొంత కలిసివచ్చే అంశమే. అయితే ప్రజలు ఎందుకు దూరమ్యారో..వారిని ఎలా దరికి చేర్చుకోవాలో ఆత్మపరిశీలన కూడా అవసరమే. గత పదేళ్ల యూపిఎ హయాంలో జరిగిన పొరపాట్లను, కుంభకోణాలపై ప్రజలకు వివరణ ఇచ్చుకోవాల్సి ఉన్నా వాటికి జోలికి వెళ్లడం లేదు. స్వాతంత్య్రం తామే తెచ్చామని, అభివృద్ధి అంతా తమ హయాంలోనే జరిగిందని గొప్పలు చెప్పుకోవడం మానాలి. దేశవ్యాప్తంగా బలం పుంజుకోవడానికి, దూరమైన వర్గాలను దరిజేర్చుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నం మంచిదే అయినా..ప్రజలకు ఏంచేయబోతున్నారో.. చెప్పుకునేందుకు సిద్దంగా ఉండాలి. కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు 'భారత్ జోడో యాత్ర' పేరిట రాహుల్ పాదయాత్ర కొంత కదలిక తీసుకుని వచ్చింది. ప్రధాని మోదీ హయాంలో సమాజంలో వివిధ వర్గాల మధ్య సామరస్యం దెబ్బ తిందని.. సామరస్యాన్ని పరిరక్షించేందుకు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు 'భారత్ జోడో యాత్ర' ప్రారంభించా నని రాహుల్ ప్రకటించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలపై ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నేతలు నిలదీస్తూనే ఉన్నారు. ఇకపోతే బిసి గణన లన్నది ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తదన్నది చూడాలి. అన్ని స్థాయిల పదవుల్లో ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు ఇస్తున్న 20 శాతం ప్రాతినిధ్యాన్ని 50 శాతానికి పెంచాలని, ఉపకులాలకు కూడా అత్యధిక ప్రాధాన్యమివ్వాలని కాంగ్రెస్ తన లక్ష్యంగా పేర్కొంది. నిజానికి ఈ వర్గాలన్నీ తొలుత కాంగ్రెస్ వెన్నంటే ఉన్నాయి. కానీ ప్రకటలనకే పరిమితం అయిన వీరి పురోభివృద్ధి ఆచరణలో కానరాలేదు. కాలక్రమంలో ఈ వర్గాలన్ని క్రమంగా దూరం అవుతూ వచ్చాయి. దీంతో మళ్లీ ఈ వర్గాలను దగ్గరకు చేర్చుకునే అవసరం ఏర్పడింది. ప్రజలను దూరం చేసుకున్నామన్న బాధను రాహుల్ గుర్తించారు. అందువల్ల సుదీర్ఘ ప్రణాళికలో ఈ ఎన్నికల్లో పోరాడుతున్నారు. సంస్థాగతంగా చేయాల్సిన మార్పులకు సంబంధించి కూడా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. పార్టీ సంస్థాగత స్వరూపం, పదవుల నియామక నిబంధనలు, కమ్యూనికేషన్లు, పబ్లిసిటీ, ప్రజలకు చేరువ కావడం, నిధులు, ఎన్నికల నిర్వహణ వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకుని ముందుకు సాగుతున్నారు. ప్రస్తుత కష్టనష్టాలను కచ్చితంగా అధిగమిస్తామని, ఇదే మన సంకల్పమని సోనియా ప్రకటించారు. ఇదంతా బాగానే ఉన్నా కొన్ని విప్లవాత్మక విషయాల్లో మోడీ తీసుకున్న నిర్ణయాలపై పార్టీ వైఖరిని చర్చించలేదు. కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, ఉమ్మడి పౌరస్మృతి వంటి విషయాల్లో కాంగ్రెస్ విపక్షాల ధోరణి తిరోగమన దిశగా ఉన్నాయి. ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం విచ్చలవిడిగా అమ్ముతున్న క్రమంలో దీనిని అడ్డుకోవడానికి ఏం చేయబోతున్నారో చెప్పలేదు. కరోనా అనంతర విపత్క పరిస్థితుల్లో ఆర్థికరంగం కుదేలయ్యింది. దీన్ని ఎలా చేస్తే ముందుకు పోతామో ఓ విధానపత్రం ప్రకటించి ఉంటే బాగుండేది. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈవీఎంలను తొలగిస్తామని, వాటి స్థానంలో బ్యాలెట్లను పునరుద్ధరిస్తామని చెప్పడం ద్వారా సాంకేతికతను అవహేళన చ ఏయడం తప్ప మరోటి కాదు. ఇలా అన్ని విషయాల్లో కాంగ్రెస్ వైఖరి ఇదని ప్రకటించి ఉంటే ప్రజలు నమ్మేవారు. కానీ అలా చేయలేక పోయారు. మేనిఫెస్టోలో కేవలం తాయిలాతు మాత్రమే ప్రకటిచారు. దేశానికి దివానిర్దేశం చేయగల విధానాలను పొందుపర్చలేదు. అయితే కాంగ్రెస్ మాత్రం ఎన్నికల ఫలితాలపై ధీమాగా ఉంది. మొత్తంగా దూరమైన ప్రజలను దగ్గరకు చేర్చుకునే క్రమంలో కాంగ్రెస్ పార్టీపై విశ్వసనీయత పెరిగేలా కసరత్తు మాత్రం చేశారు. ఈ కసరత్తు ఫలిస్తుందా...లేదా అన్నది జూన్ 4న ప్రకటించే ఫలితాల్లో వెల్లడి కానుంది.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

వరంగల్, మార్కెట్లలో అమ్మకాలకు వచ్చే రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని మార్కెటింగ్ అధికారులు సూచించారు. ఈ మేరకు అన్ని మార్కెట్లకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. మార్కెట్‌కు వచ్చే ఉత్పత్తి పూర్తి స్థాయిలో కొనుగోలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని జేసీ ఆదేశించారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో నాణ్యత ప్రమాణాలు కలిగిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పంట కోత దశకు చేరుకున్న తరుణంలో, మార్కెటింగ్ సౌకర్యాల కల్పనపై ముందస్తు ఏర్పాట్లకు సిద్ధం కావాలని సూచించారు. జిల్లా కంది పంట సాగు, దిగుబడి, గతంలో క్రయ, విక్రయాలు, సౌకర్యాలు, ఇబ్బందులపై జేసీ సమీక్షించారు.

# పల్నాడు అల్లర్లపై టిడిపి కమిటీ

అమరావతి, ఏపీలో పలువురు టీడీపీ నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. పల్నాడు అల్లర్లకు సంబంధించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో ఆరుగురిని సభ్యులుగా చేర్చుతూ.. వారంతో అల్లర్లు జరిగే ప్రాంతానికి వెళ్లి టీడీపీ శ్రేణులకు అండగా ఉండాలని అధినేత ఆదేశించారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు.. ఎక్కడికక్కడ తెలుగుదేశం నేతలను గృహనిర్బంధం చేసారు. విశాఖపట్నంలోని భోగాపురంలో టీడీపీ నేత బోండా ఉమను (ఃుఆఖ ఒ;జీట౹ఽ ఃనీనిటజీ జపజీ) పోలీసులు గృహనిర్బంధం చేశారు. పల్నాడు కమిటీలో ఉమ సభ్యుడు కావడంతో హౌస్ అరెస్ట్‌కు వచ్చామని పోలీసులు చెబుతున్నారు. అయితే తాను భోగాపురంలో బావమరిది ఇంటికి ఫంక్షన్‌కు వచ్చానని బోండా ఉమా చెప్పినా పోలీసులు వినిపించుకోని పరిస్థితి. తాను విశాఖ నుంచి పల్నాడుకు ఎలా వెళ్తానంటూ టీడీపీ నేత ప్రశ్నించారు. ఇంత చెప్పినప్పటికీ పోలీసుల మాత్రం వెనక్కి తగ్గలేదు. 'అయినా సరే, బయటకు వెళ్లవద్దు' అంటూ ఖాకీలు స్పష్టం చేశారు. అయితే నోటీస్ తీసుకునేందుకు ఉమా తిరస్కరించారు. భోగాపురంలో ఉమా బస చేసిన ఇంటి వద్ద భోగాపురం పోలీసులు మకాం వేశారు.మరోవైపు మాజీ మంత్రి నక్కా ఆనందబాబును కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. దీనిపై మాజీ మంత్రి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసులు ఇంకా వింతపోకడలు మానుకోవడం లేదని, త్వరలోనే మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని వాళ్లకు చెప్పినట్లు ఆయన తెలిపారు. శాంతి భద్రతలు పరిరక్షించకుండా.. మమ్మలి హౌస్ అరెస్టు చేయడమేంటని నక్కా ఆనందబాబు ప్రశ్నించారు. నక్కా ఆనందబాబుతో పాటు టీడీపీ అభ్యర్థులు జూలకంటి బ్రహ్మారెడ్డి, యరపతినేని శ్రీనివాసరావులును కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కాగా పల్నాడు అల్లర్లపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేశారు. దాడుల నేపథ్యంలో టీడీపీ నేతలకు అండగా నిలబడేందుకు అధినేత ప్రత్యేక కమిటీని నియమించారు. ఈ కమిటీలో వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, బోండా ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, లావు శ్రీకృష్ణదేవరాయులు, జంగా కృష్ణమూర్తి సభ్యులుగా ఉన్నారు. కమిటీ సభ్యులు అల్లర్లు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి టీడీపీ కార్యకర్తలకు అండగా నిలబడాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# ఎవరికి లాభం ?

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ లో ఏ ఎన్నికలు జరిగినా ప్రధానంగా కుప్పం, పులివెందుల పేరు వినిపిస్తోంది. మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిలు ఇక్కడి నుంచి ఆ నియోజకవర్గాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టారు. తాజాగా ఇలాంటి ప్రత్యేకత కలిన నియోజకవర్గాల జాబితాలోకి పిఠాపురం చేరింది. ఇంకా చెప్పాలంటే ఈసారి ఎన్నికల్లో పిఠాపురమే హాట్ టాపిక్ గా మారింది. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఇక్కడి నుంచి పోటీ చేస్తుండటమే ఇందుకు కారణం.

పిఠాపురంలో పెరిగిన పోలింగ్ శాతం :

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం అధికంగా వుంటుంది. దీంతో జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఈ నియోజకవర్గాన్ని ఎంపిక చేశారు. గతంలో తన పాపులారిటీ గెలిపించలేకపోయింది కాబట్టి ఈసారి తన సామాజికవర్గాన్ని నమ్ముకున్నారు పవన్. తాను రాష్ట్రవ్యాప్తంగా కూటమికి ప్రచారం చేస్తూనే తాను పోటీచేసే పిఠాపురంలో ప్రచారంపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రిజల్ట్ బెడిసికొట్టకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక పవన్ కల్యాణ్ కోసం తెలుగు సినీతారలు పిఠాపురం బాట పట్టారు. ఒక్క చిరంజీవి తప్ప మెగా కుటుంబమంతా పిఠాపురం ప్రచారంలో ఉంది. ముందునుండే నాగబాబు దంపతులు, వారి తనయుడు వరుణ్ తేజ్ ప్రచారంగా చివర్లో రాంచరణ్ తల్లి సురేఖతో కలిసి బాబాయ్ కి మద్దతుగా పిఠాపురం వెళ్లారు. ఇక కొందరు సినిమావాళ్లు పిఠాపురంలోనే వుంటూ జనసైనికులతో కలిసి ప్రచారం చేపట్టగా మరికొందరు సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం చేశారు. ఇక జనసేన, టిడిపి నాయకులు కూడా ముమ్మరంగా ప్రచారం చేశారు. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా పిఠాపురం నియోజకవర్గాన్ని చాలా సీరియస్ గా తీసుకుంది. పవన్ పై పోటీచేస్తున్న అభ్యర్థి వంగా గీతకు కావాల్సిన సహకారం అందించింది వైసిపి అధిష్టానం. ఆమె కూడా పిఠాపురంలో ముమ్మర ప్రచారం చేశారు. ఇలా అధికార పార్టీ, ప్రతిపక్ష కూటమి, సినిమా వాళ్ళ ప్రచారంతో పిఠాపురం ఓటర్లు కదిలారు. దీంతో పిఠాపురం అసెంబ్లీలో ఏకంగా 86 శాతం పోలింగ్ నమోదయ్యింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే పిఠాపురంలో 80 పోలింగ్ నమోదైంది. అంతకు ముందు 2014 అయితే 79 శాతమే. ఈసారి పోలింగ్ శాతం ఏకంగా 6 శాతం పెరగడంతో ఇది ఎవరికి అనుకూలంగా మారుతుందన్న చర్చ మొదలయ్యింది. ఎవరికి వారు పెరిగిన పోలింగ్ తమకే లాభం చేస్తుందన్న ధీమాతో వున్నాయి.

జనసేన వాదన :

పిఠాపురంలో హైవోల్టేజ్ రాజకీయాల నేపథ్యంలో ప్రతి ఓటు కౌంట్ అవుతుంది. అలాంటిది గత ఎన్నికలతో పోలిస్తే ఏకంగా ఆరు శాతం ఎక్కువగా ఓట్లు పోలయ్యాయి. దీనికి కారణం పవన్ కల్యాణ్ పోటీలో వుండటమేనని జనసేన నాయకులు అంటున్నారు. ఈ పెరిగిన ఓట్లు కూడా తమకే లాభం చేస్తాయన్న నమ్మకంతో వున్నారు. ఈసారి పవన్ గెలుపు ఖాయమని అంటున్నారు. పవన్ కల్యాణ్ సోదరుడు, జనసేన నాయకుడు నాగబాబు అయితే మరో ముందుకేసి పిఠాపురం ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పిఠాపురంలో గెలుపు పక్కా... మెజారిటీ ఎంతన్నదే మ్యాటర్ అని అంటున్నారు. టిడిపి నేత వర్మ కూడా పవన్ గెలిచి తీరతాడని అంటున్నారు. పవన్ కల్యాణ్ కోసమే ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలను తరలివచ్చారని ... ఆయనను గెలిపించాలన్న తపన వారిలో కనిపించింది. పిఠాపురం నుంచి గెలిచే పవన్ కూటమి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు స్థానిక జనసేన నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వైసిపి వాదన :

పిఠాపురంలో ఓటింగ్ శాతం పెరగడంపై వైసిపి వాదన మరోలా వుంది. పిఠవంగా గీతకు ప్రజలు మద్దతుగా ఉన్నారు ... ఆమెను గెలిపించేందుకే పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివస్తున్నట్లు చెబుతున్నారు. కేవలం నియోజకవర్గం మారిందంటే... పవన్ కు ఈ ఎన్నికల్లోనూ 2019 ఫలితమే రిపీట్ అవుతుందని అంటున్నారు. పిఠాపురంలో వంగ గీత, రాష్ట్రంలో వైసిపి గెలుపు ఖాయమని అభిప్రాయపడ్డారు. గత ఐదేళ్లలో జగన్ సర్కార్ చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలనే వైసిపిని గెలిపిస్తాయన్న ధీమాను వైసిపి నాయకులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పోలింగ్ శాతం పెరగడానికి ఇదికూడా ఓ కారణమని అంటున్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులను ఆదుకోవాలి

గుంటూరు, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చడం అన్యాయమన్నారు. కార్మికుల కనీస వేతనం రూ.24 వేలు ఇచ్చి ఇతర సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లలో అదే ఉదాసీనత



వరంగల్/నిజామాబాద్,అన్నదాతలను ఏ ప్రభుత్వం వచ్చినా ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వబం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్దం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు పంటను అమ్ముకోవడం అన్నదాలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్కజొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళ్లు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి వేరుశనగను కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. మరికొందరు క్వింటాల్‌కి రూ. 4వేల చొప్పున ఖరీదు చేస్తామని చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక వరంగల్ జిల్లాలో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు.

పంట పండించడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగుచేయడం భారంగా మారుతోంది. మద్దతు ధర పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కామారెడ్డి జిల్లాలో న్నదాతలు ఆందోళన చేపట్టారు. ధాన్యం తూకం వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తీరుకు నిరసనగా బోధన్–హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు బైఠాయించారు. ఐదు రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ. 10–రూ. 20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళు చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఈ విషయంలో రేవంత్ ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో అధికారులకు గట్టి ఆదేశాలు ఇవ్వాలి.

# ఏపి ప్రభుత్వ తీరుపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీం ఆదేశాలను సైతం పట్టించుకోకుండా యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలను సాగించిన ఏపీ ప్రభుత్వంపై సుప్రీం ధర్మాసనం మండిపడింది. అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమిటీలో కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధి కారులను కూడా నియమించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. నాలుగు రోజుల్లోపు అక్రమ ఇసుక రీచ్‌లను సందర్శించి వాటిని నిలిపివేయడానికి తగిన చర్యలను తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక సెల్ లను కూడా ఏర్పాటు చేయాలని సుప్రీం ఆదేశించింది.అక్రమ ఇసుక తవ్వకాలను నిషేదించడానికి పెద్ద ఎత్తున పబ్లిసిటీ ఇవ్వాలి. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్లు, ఈ మెయిల్ ఐడీలను కూడా ఏర్పాటు చేయాలి. తమ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కార చర్యలను తీసుకుంటాం. కమిటీలోని అధికారులు సుప్రీంకోర్టు నియమించిన అధికారులుగా గుర్తెరిగి విధులను నిర్వర్తించాలి. ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోండని సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ధృవీకరించింది. ఆ మేరకు మధ్యంతర నివేదికను సమర్పించింది. 10 వేల కోట్ల రూపాయల మేరకు అక్రమ ఇసుక రవాణా జరిగిందని ప్రతివాది తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా.. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం కొనసాగిస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలను ఫోటోలు, ఆధారాల సహా ప్రతివాది దండా నాగేంద్ర కుమార్ నేడు సుప్రీం ముందు ఉంచారు. జస్టిస్ అభయ్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణం నిలిపివేయడానికి వెంటనే అధికారుల బృందాలను క్షేత్ర స్థాయికి పంపాలని గత వారం సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అధికారులు కూడా క్షేత్ర స్థాయికి వెళ్లి అక్రమ ఇసుక తవ్వకాలు



ఆపేశారా.. లేదా? అన్నది తనిఖీ చేయాలని కూడా సుప్రీం ఆదేశించింది. ఇసుక అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. ఏపీ ప్రభుత్వం చర్యలన్నీ కాగితాలకే పరిమితమని తమకు తెలుసని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నేడు సుప్రీంకోర్టు అక్రమ ఇసుక తవ్వకాల నిలిపివేతపై తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఏపీ ప్రభుత్వాన్ని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు ఇంకా కొనసాగుతున్నాయంటూ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ కూడా సుప్రీంకోర్టుకు నివేదించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. టోల్‌ఫ్రీ నంబర్, ఈమెయిల్ ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం కల్పించాలని సూచించింది. కేంద్ర పర్యావరణశాఖ తరచూ తనిఖీలు చేపట్టాలని.. ఆ సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు చెప్పాక కూడా యంత్రాలు వాడారని కేంద్ర పర్యావరణశాఖ తరపు న్యాయవాది తెలపగా.. కోర్టు ఉత్తర్వులను అనంతరం తదుపరి విచారణ జులై 15కి వాయిదా వేసింది.

# వరంగల్ సీటుపై ఎవరి అంచనాలు వారివే




వరంగల్,వరంగల్ రిజర్వుడు లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్న ముగ్గురూ కొత్త అభ్యర్థులే. వీరి భవితవ్యం జూన్ నాలుగున తేలనుంది. ఎవరు గెలుస్తారన్న దానిపై జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మొన్నటి ఎన్నికల్లో 64.08 పోలింగ్ శాతం నమోదు అయ్యింది. ఇక బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు కూడా బిఆర్ఎస్ ఆశ్రమం నుంచి వచ్చినవారే కావడం విశేషం. కాంగ్రెస్ నుంచి కడియం కావ్య, బిఆర్ఎస్ నుంచి మారెపల్లి సుధీర్ కుమార్, బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌లు పోటీపడ్డారు. వీరు ముగ్గురు కూడా బిఆర్ఎస్ నేతలు కావడం, ఎన్నికల ముందు కాంగ్రెస్, బిజెపిల్లో చేరి పోటీ చేయడంతో ఎన్నిక ఆసక్తిగా మారింది. మొత్తంగా సోమవారం పోలింగ్ ముగిసింది. దీంతో ఎవరికి వారు గెలుపుపై ధీమాగా ఉన్నారు. మోడీ ఛరిస్మాతో గెలుస్తున్నామని ఆరూరి రమేశ్ ధీమాగా ఉన్నారు. అధికార్ కాంగ్రెస్ అభ్యర్థి కావ్య కూడా ఇదే ధీమాతో ఉన్నారు. కెసిఆర్ ఛరిష్మతో గెలుస్తానని సుధీర్ కుమార్ ధీమాగా ఉన్నారు. పోలింగ్‌కు సంబంధించి పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్‌తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంలను ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని స్టాం÷–రగ్ రూంల్లో భద్రపర్చినట్లు ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు.

మంగళవారం స్ట్రాంగ్‌రూంల వద్ద జనరల్ అబ్జర్వర్ బండారు స్వాగత్ రణ్వీర్ చంద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఏఆర్వోలతో కలిసి స్ట్రాంగ్ రూంలకు సీల్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్టాం÷–రగ్ రూముల్లో ఎన్నికల సామగ్రిని భద్రపర్చినట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో అతి ఎక్కువ, అతి తక్కువ పోలింగ్ జరిగిన కేంద్రాలు, ఈవీఎంలు, రిప్లేస్‌మెంట్ జరిగిన బూత్‌లను స్క్రూటినీ చేశామన్నారు. వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో 68.86 శాతం పోలింగ్ నమోదైందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా నమోదైన శాతం కూడా వెల్లడిస్తామన్నారు. ప్రతి స్టాం÷–రగ్ రూంకు ఒక గార్డ్ ఉంటారని, వారితో లాగ్‌బుక్ నిర్వహిస్తామని, స్టాం÷–రగ్‌రూం ఆవరణలోకి ఎవరినీ అనుమతించబోమన్నారు. అభ్యర్థులు వారి తరఫున వచ్చే ఏజెంట్లకు ప్రత్యేక రూం ఏర్పాటు చేసి, స్టాం÷–రగ్‌రూంల సీసీ ఫుటేజీలను బిగ్ స్క్రీన్లపై ఏర్పాటు చేసి ప్రదర్శిస్తామన్నారు. అభ్యర్థులు వారి ఏజెంట్లు 24 గంటలు ఆ ఫుటేజీలను చూడొచ్చన్నారు. పోలీసుల సమక్షంలో ఇన్నర్ పెరిమీటర్ వరకు వారి పోలీస్ ఎస్కార్ట్‌తో పరిశీలించొచ్చన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గోదాముల్లో ఎన్నికల సామగ్రిని భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఆయన స్టాం÷–రగ్ రూంలను పరిశీలించారు. అనంతరం మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులతో సమీక్షించారు. మూడంచెల భద్రతతోపాటు ఇప్పటికే 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 24 గంటలూ సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో అందరి సహకారంతోనే పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఆర్వో ప్రావీణ్య తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆమె ఈ సందర్భంగా అభినందించారు. అలాగే, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పీసీసీ కుర్చీ కోసం భట్టి గట్టి పట్టు?..

హైదరాబాద్, పీసీసీ అధ్యక్ష పదవిని చేజిక్కించుకునేందుకు రాష్ట్ర కాంగ్రెస్‌లో పెద్ద ఎత్తున లాబీయింగ్‌లు మొదలయ్యాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అధ్యక్ష పదవి కూడా కీలకం కానున్నది. దీంతో అధిష్ఠానం పెద్దలను ప్రసన్నం చేసుకుని, ఈ పదవిని దక్కించుకునేందుకు ముఖ్యనేతలు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ ఇప్పటికే ప్రయత్నాలు జోరందుకున్నట్టు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ గురువారం గాంధీభవన్‌లో చేసిన వ్యాఖ్యలతో రూఢీ అయ్యింది. పీసీసీ చీఫ్ పదవిని దక్కించుకునేందుకు ఎస్సీ, బీసీ నేతలు ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నారు. పార్టీ అగ్రనేత గాంధీ ఎన్నికల ప్రచారంలో ఉండటంతో ఆయనకు సన్నిహితులైన, ఆయనను ఒప్పించగలిగిన నాయకుల దగ్గర లాబీయింగ్ మొదలు పెట్టినట్లు తాజా సమాచారం.పార్లమెంట్ ఎన్నికల తరువాత టీపీసీసీకి కొత్త అధ్యక్షుడిని నియమించనున్నట్టు ఇప్పటికే స్థాపన సంకేతాలు నేపథ్యంలో ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. పీసీసీ చీఫ్ రేసులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముందు వరుసలో ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఖమ్మం ఎంపీ టికెట్‌ను తన సతీమణికి ఇప్పించుకునేందుకు చివరి వరకు ప్రయత్నించి భంగపడటంతో కనీసం పీసీసీ అధ్యక్ష పదవి అయినా తనకు తనకు భట్టి డిమాండ్ చేస్తున్నట్టు తెలిసింది. పాత తరం కాంగ్రెస్ కూడా భట్టికి మద్దతుగా నిలుస్తున్నట్లు తెలిసింది. అధిష్ఠానాన్ని ప్రభావితం చేయగలిగిన నేతలతో భట్టి లాబీయింగ్ చేస్తున్నట్టు ఈ వర్గాల సమాచారం. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన మరుసటి రోజు భట్టి విక్రమార్క, మరో సీనియర్ నేత, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో భేటీ అయ్యి ఇదే అంశంపై చర్చించినట్లు తెలిసింది. కర్ణాటకలో పీసీసీ అధ్యక్ష పదవిలో అక్కడ డిప్యూటీ డీకే శివకుమార్ కొనసాగుతున్న సమాచారం అదే తరహాలో తనకు కూడా సీఎం భట్టి కోరుతున్నట్టు సమాచారం.

మహేశ్‌కుమార్‌గౌడ్ వైపు రేవంత్‌రెడ్డి మొగ్గు

ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మా మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పీసీసీ అధ్యక్ష పీఠం కట్టబెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మొగ్గు చూపుతున్న విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రిగా అగ్రకుల (రెడ్డి) సామాజిక వర్గం, డిప్యూటీ సీఎంగా, స్పీకర్‌గా ఎస్సీ సామాజికవర్గానికి చెందిన (భట్టి విక్రమార్క, గడ్డం



ప్రసాద్‌కుమార్) వ్యక్తులు పీసీసీ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి ఇవ్వడం సముచితంగా ఉన్నట్లు రేవంత్ సీఎంరెడ్డి కోరినట్లు తెలిసింది. ఇదే సామాజిక వర్గానికి చెందిన మధుయాష్కీగౌడ్ కూడా పీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నప్పటికీ, తనకు నమ్మకమైన వ్యక్తిగా మహేశ్‌కుమార్‌గౌడ్ వైపు రేవంత్‌రెడ్డి మొగ్గు చూపుతున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. తనకు సీఎం మద్దతు ఉండటంతో కచ్చితంగా కాబోయే పీసీసీ అధినేత తానేనని మహేశ్‌కుమార్‌గౌడ్ ధీమాగా ఉన్నట్లు తెలిసింది. కాగా, మొదటి పార్టీకి నుంచి విధేయుడిగా ఉండి, పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమైన తనకు సీఎం పదవి దక్కలేదని, తన భార్యకు ఎంపీ టికెట్ ఇవ్వలేదని, కనీసం తనకు పీసీసీ అధ్యక్ష పదవి దక్కలేదని భట్టి విక్రమార్క గట్టిగా పట్టుబడుతున్నట్లు తెలిసింది.రాహుల్‌గాంధీని ప్రసన్నం చేసుకునేందుకు ఆయన వెంటే ఉంటూ రాయబరేలి ప్రచారానికి భట్టి వెళ్లినట్టు పార్టీలు చర్చించుకుంటున్నాయి. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో ఇటీవల బెంగళూరులో జరిగిన సమావేశమైన సందర్భంగా కూడా తనకు పీసీసీ అధ్యక్ష పదవిని ఎంపిక భట్టి కోరినట్టు ఆయన సన్నిహిత వర్గాల సమాచారం. ఈ అంశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే భట్టికి హామీ ఇచ్చినట్టు ఈ వర్గాల సమాచారం. మంత్రులు కోమరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా భట్టి విక్రమార్క వైపు మొగ్గు చూపుతుండటంతో తనకు నమ్మకమైన వ్యక్తికి దక్కేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఏవిధంగా పావులు కదుపుతారో వేచి చూడాలి.

# బీజేపీకి 400 సీట్లు వస్తే, పీఎంగా అమిత్ షా, కమలనాథుల్లో చర్చ

న్యూఢిల్లీ,నరేంద్రమోదీ తర్వాత ప్రధానమంత్రి అమిత్ షా అవుతారా? ఈ మధ్యకాలంలో దీనిపై ఎందుకు చర్చ జరుగుతోంది? 400 పైచిలుకు సీట్లను బీజేపీ ఎందుకు టార్గెట్‌గా పెట్టుకుంది? రాజ్యాంగం ఏమైనా మార్చే అవకాశముందా? ఎన్నికల ముందు ఈ చర్చ ఎందుకొచ్చింది? ఇలా రకరకాల ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. కాకపోతే ప్రత్యర్థి పార్టీల నుంచి దీనికి సంబంధించిన ఓ ఫీలర్ బయటకురావడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ స్లోగన్ 400 పైచిలుకు సీట్లు. ఈ మాట వెనుక అసలు మర్మం ఏమిటన్నది అంతా సస్పెన్స్. కాకపోతే రష్యా అధ్యక్షుడు పుతిన్ బాటలోనే నడవాలని ప్రధాని మోదీ ఆలోచన చేస్తున్నట్లు వార్తలు లేకపోలేదు. తొలుత రష్యాకు ప్రధాని అయిన పుతిన్, రాజ్యాంగ సవరణకు కావాల్సినంత మెజార్టీ తెచ్చుకున్నారు. దాని తర్వాత అధ్యక్షుడి పోటీ చేసి కంటిన్యూ అవుతున్నారు. అదే బాటలో ప్రధాని మోదీ అడుగు వేస్తున్నారా అన్న సందేహాలు కలగమానదు.అదే జరిగితే ఇండియా కూడా అధ్యక్ష పాలనకు శ్రీకారం చుడుతుందా? అప్పుడు అధికారాలన్నీ ప్రెసిడెంట్ చేతిలో ఉంటాయి. ఎందుకంటే బీజేపీ రూలింగ్‌లోకి వచ్చాక బ్రిటీష్ చట్టాలను చాలా వరకు మార్చింది. ఈ క్రమంలో అధ్యక్ష తరహా పాలనకు కమలనాథులు ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. మోదీ అధ్యక్షుడైతే, ప్రధానిగా అమిత్ షా ఉండడం ఖాయం. అన్నట్లు ఆ మధ్య దేశంలో అధ్యక్ష ఎన్నికల గురించి భారీగా చర్చ జరిగింది. దీనికి కాంగ్రెస్ సానుకూలంగా ఉన్నట్లు గతంలో పాలించిన పెద్దలు పలు సందర్భాలు చెప్పిన మాటలు గుర్తు చేశారు.సీన్ కట్ చేస్తే.. ఈసారి బీజేపీ అధికారంలోకి వస్తే అమిత్ షా ప్రధానమంత్రి కావడం ఖాయమని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్లు నిండిన నేతలకు ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఎలాంటి పదవులు ఇవ్వరాదన్నది బీజేపీ ప్రధాన సిద్ధాంతం. ఈ నిబంధనను తీసుకొచ్చింది నరేంద్రమోదీయే. ఈ క్రమంలో బీజేపీకి చెందిన పలువురు సీనియర్లు అద్వానీ, మురళీమనోహర్ జోషి, యడ్యూరప్పతోపాటు




పలువురు రాజకీయాలకు దూరమయ్యారన్నది కేజ్రీవాల్ బలంగా చెప్పినమాట. ప్రధాని నరేంద్రమోదీకి వచ్చే ఏడాదితో 75ఏళ్లు నిండుతాయి. ఆయనకు రిటైర్మెంట్ వయస్సు దగ్గరపడినట్టే. ఈ లెక్కన మోదీ తర్వాత రేసులో ఉన్నది అమిత్ షా అన్నది కేజ్రీవాల్ లెక్క. మరి తీసుకొచ్చిన నిబంధనను మోదీ కంటిన్యూ చేస్తారా? ఈ క్రమంలో ప్రెసిడెంట్ ఎన్నికలకు తెరలేపుతారా? అన్నది అసలు ప్రశ్న. కొద్దిరోజులు ఆగితే ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పడడం ఖాయమని ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నమాట.

### బైక్‌ను ఢీకొన్న లారీ: దంపతులకు తీవ్ర గాయాలు

యాదాద్రి భువనగిరి,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. బైక్‌పై వెళ్తున్న దంపతులను లారీ ఢీ కొట్టి కొద్ది దూరం ఈడ్చుకెళ్లింది. మంటలు చెలరేగి బైక్ పూర్తిగా దగ్ధమైంది. దంపతులిద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి

# ప్రజావ్యతిరేకతను మూటకట్టుకున్న కాంగ్రెస్



నల్లగొండ,అతి తక్కువ సమయంలో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ అంటూ ఈటల రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఇప్పటికే విశ్వాసం కోల్పోయారని తీవ్రంగా వ్యాఖ్యానించారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. త్వరలోనే వరంగల్–నల్గొండ–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో బీజేపీ తరఫున గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన తరఫున పార్టీకి చెందిన కీలక నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి ఈటల రాజేందర్ హాజరై.. కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టయ్యిందన్నారు. కేసీఆర్‌పై ఉన్న వ్యతిరేకతతోనే కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. కాంగ్రెస్ నేతల అవినీతికి, దందాలకు అడ్డులేదని.. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతుక లేకుంటే అధికార పక్షానిదే ఏకపక్షం అవుతుందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

### మెదక్ జిల్లాలోవిషాద ఘటన

మెదక్, మెదక్ జిల్లాలోవిషాదం చోటు చేసుకుంది. కరెంట్ షాక్‌తో తల్లి, కొడుకు మృతి చెందారు. ఈ హృదయవిదాకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఉసిరికపల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మణెమ్మకు(45) కొడుకు, కూతురు ఉన్నారు. కాగా, మణెమ్మ బట్టలు అరేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కి గురయింది.గమనించిన కుమారుడు ప్రసాద్, కుమార్తె శ్రీలత తల్లిని కాపాడే ప్రయత్నంలో వారు కూడా విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ఈ ప్రమాదంలో తల్లి, కొడుకు మృతి చెందగా కూతురు శ్రీలతకి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీలతను చికిత్స కోసం తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com